జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖకు చొరవచూపండి

- పార్లమెంటు, అసెంబ్లీల్లో బీసీ రిజర్వేషన్ల కోసం వత్తిడి తేవాలి
- కేంద్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.లక్ష కోట్లు అవసరం
- మంత్రి నారా లోకేష్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య



**న్యూఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ను బుధవారం రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి లోకేష్‌కు అందజేశారు. బీసీలకు హక్కులు, అవకాశాల కోసం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపర్చినప్పటికీ వారి అభివృద్ధికి ఇంతవరకు నిర్మాణాత్మకమైన చర్యలు లేవు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం 1953లో కాకాకలేల్కర్ కమిషన్, 1978లో మండల్



కమిషన్‌ను నియమించారు. కమీషన్లు ఆయా కులాల విద్యా, వృత్తి, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసి వారి అభివృద్ధికి సిఫార్సులను సమర్పించాయి. కానీ, ఆ సిఫార్సులు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. దేశంలో 70 కోట్ల మందికి పైగా ఉన్న బీసీ జనాభా అభివృద్ధి చెందకపోతే భారత్ సూపర్ పవర్‌గా మారడం అసాధ్యం. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖలను కలిగి ఉన్నాయి, రాష్ట్రాలను పర్యవేక్షించడానికి, సమన్వయం చేయడానికి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం. ఇందుకోసం తెలుగుదేశం పక్షాన చొరవ చూపండి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు కల్పించేందుకు బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా వత్తిడి తేవాలి. బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్‌లో రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అసెంబ్లీల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా వత్తిడి తేవాలి. బీసీ, ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాజ్యాంగాన్ని సవరించి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలుచేయాలి. ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా సామాజిక భద్రతా చట్టాన్ని ఓబిసిలకు కూడా విస్తరించాలి. ప్రైవేటు రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను అమలుచేయాలి.

సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, నేషనలైజ్డ్ బ్యాంక్ చైర్మన్లు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల చైర్మన్లు, కార్పొరేషన్లు, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, కేంద్ర స్థాయిలోని ఇతర బోర్డుల అధిపతుల నియామకాల్లో జనాభా ప్రకారం బీసీలకు 50% కోటా కల్పించాలని కృష్ణయ్య కోరారు. అలాగే, కేంద్ర స్థాయిలో బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు, ఫీజు రీ యింబర్స్‌మెంట్, పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లు వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టాల్సి ఉంది.

విద్యారంగంలో బీసీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం బడ్జెట్ కేటాయింపులు జరగాలి. బీసీల సామాజిక, విద్య, ఆర్థికాభివృద్ధి, హాస్టళ్ల మంజూరు, వారి సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్ లో రూ.లక్ష కోట్లు కేటాయించేలా గళం విప్పాలి. కేంద్ర ప్రభుత్వం ఐఐఎం, ఐఐటి వంటి ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌లలో కేంద్ర విద్యా సంస్థల్లో బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించారు. అయితే, ప్రవేశం పొందడానికి ఫీజు నిర్మాణం బాగా ఎక్కువగా ఉంది, ఇది ఓబీసీ విద్యార్థులకు అందుబాటులో ఉండదు. జాతీయ విద్యా సంస్థల్లో బీసీ విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడం, ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకాలను అమలు చేసేలా చొరవ చూపాలని కృష్ణయ్య మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేశారు.



# మహానాడు మరిన్ని అద్భుతాలు ఆవిష్కరించాలి

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**అమరావతి, మహానాడు:** మహానాడు వార్షికోత్సవం సందర్భంగా మహానాడు మీడియా టీంను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. చిత్రంలో మహానాడు మీడియా అధినేత బోడేపూడి వెంకట సుబ్బారావు(బిఎస్ఆర్),చీఫ్ ఎడిటర్ మార్తి సుబ్రహ్మణ్యం, గుంటూరు ప్రతినిధి వాసిరెడ్డి రవిచంద్ర, మహానాడు డిజిటల్ ప్రతినిధి జి.హనుమంతరావులు ఉన్నారు.

ఈ సందర్భంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, ప్రజాపక్షం వహిస్తున్న మహానాడు డిజిటల్ దినపత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.







# డేటా సిటీ పనులు వేగవంతం చేయండి

- గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో మంత్రి లోకేష్ భేటీ

**న్యూఢిల్లీ, మహానాడు:** గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ (పబ్లిక్ సెక్టార్ అండ్ ఎడ్ టెక్) ఆశిష్, వారి బృందాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటు చేయబోయే డేటా సిటికి సంబంధించి చర్చించారు. ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన అనుమతులు, భూ కేటాయింపులు, పాలసీని త్వరితగతిన ఇస్తామని, ఇందుకోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు.

డేటా సిటీ ఏర్పాటును కంపెనీ తరపున వేగవంతం చేయాలని, దీనివల్ల విశాఖ ఐటి ముఖచిత్రం మారుతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐలో ప్రపంచ స్థాయి అప్లికేషన్‌లను రూపొందించడానికి, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు గూగుల్ డాటా సిటీ గేమ్ ఛేంజర్ కానుందని అన్నారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కు ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్ ఈ సందర్భంగా కొనియాడారు. డాటా సిటీ పనుల వేగవంతానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు.



**03**

**ఏపీలో కొత్తగా నేషనల్ హైవే!**



**03**

**ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ అవశ్యం**




# ఢిల్లీ పీఠం బీజేపీదే?

- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

**ఢిల్లీ:** ఢిల్లీ పీఠం బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఈ మేరకు వివిధ సర్వే సంస్థలు తమ అంచనాలను బుధవారం విడుదల చేశాయి. రెండున్నర దశాబ్దాలకు పైగా అధికారానికి దూరంగా ఉన్న బీజేపీ ఆమ్‌ఆద్మీకి గట్టి పోటీ ఇచ్చిందంటున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో 70 స్థానాలుండగా.. మెజార్టీ మార్కు 36. పీపుల్స్ పల్స్ : బీజేపీ 51-60, ఆప్ 10-19. ఏబీపీ మ్యాట్రిజ్:

బీజేపీ 35-40, ఆప్ 32-37, ఆత్మసాక్షి: బీజేపీ 38-41, ఆప్ 27-30, కాంగ్రెస్ 1-3, చాణిక్య స్ట్రాటజీస్: బీజేపీ 39-44, ఆప్ 25-28, కేకే సర్వే:

బీజేపీ 22, ఆప్ 39, ఢిల్లీ టౌమ్స్ నౌ: బీజేపీ 39-45, ఆప్ 22-31 వస్తాయని సర్వే ఫలితాలను వెల్లడించాయి.

## ఏపీలో ఎడ్యుకేషన్ మినిస్టర్స్

# కాంక్లేవ్ అవసరం

- పీఎం శ్రీ పథకంలో మరో 1514 పాఠశాలలకు అవకాశం ఇవ్వండి
- పూర్వోదయ పథకం కింద రూ.5,684 కోట్లు మంజూరు చేయాలి
- కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనాన్ని ఏపీలో ఏర్పాటుచేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని, విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాన్క్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఏపీలో విద్యావ్యవస్థ కుంటుపడింది. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయి. కెజిబివిలు, నైపుణ్య విద్య, ఐసీటీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు.

పీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం.

మిగతా.. 2లో

# మహానాడు మహోన్నతంగా ఎదగాలి

**- ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**అమరావతి, మహానాడు:** మహానాడు వార్షికోత్సవం సందర్భంగా మహా నాడు మీడియా టీంను మంత్రి సత్యకుమార్ అభినందించారు. చిత్రంలో మహానాడు మీడియా అధినేత బోడేపూడి వెంకట సుబ్బారావు(బిఎస్ఆర్),చీఫ్ ఎడిటర్ మార్తి సుబ్రహ్మణ్యం, గుంటూరు ప్రతినిధి వాసిరెడ్డి రవిచంద్ర, మహానాడు డిజిటల్ ప్రతినిధి జి.హనుమంతరావులు ఉన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ అగ్ర పత్రికలతో రాసిలోనూ, వాసిలోనూ పోటీపడుతూ సంచలన వార్తలను ఆవిష్కరిస్తున్న మహానాడు మీడియా బృందాన్ని అభినందించారు. అట్టడుగు స్థాయి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు మహానాడు మీడియా బృందం మరింత కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా వ్యయప్రయాసలకొర్చి పత్రికను



నిర్వహిస్తున్న బొడెపూడి సుబ్బారావును మంత్రి సత్యకుమార్ అభినందించారు.

# రోగులు సంతృప్తి పడేలా వైద్యులు పనిచేయాలి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, మహానాడు:** ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో రోగులు సంతృప్తి చెందేలా డాక్టర్లు పనిచేయాలని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో(జిజిహెచ్‌లు) సూపరెంటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాల్ని సాధించగలుగుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిజిహెచ్‌ల సూపరెంటెండెంట్లతో ఐవిఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్‌పై బుధవారం వెలగపూడి ఏపీ సచివాలయం నుండి నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.



ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా, పరిశుభ్రత, మందుల సరఫరా, సిబ్బంది ప్రవర్తన, అవినీతి తదితర అంశాలపై

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025 ||



## శ్రీ కొట్నాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం
# అభివృద్ధికి సహకరించండి

- మంత్రి ఆనంను కోరిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**అమరావతి, మహానాడు:** దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. బనగానపల్లె నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధి గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ముఖ్యంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సొంత నియోజకవర్గం బనగాన పల్లెలోని పలు దేవాలయాల అభివృద్ధి, ఆయా ఆలయ ప్రాంగణాల అభివృద్ధి, మరమ్మతులు, సౌకర్యాల పెంపు తదితర అంశాలపై ఈ ఇరువురు మంత్రులు చర్చించారు. ప్రముఖ దేవాలయమైన శ్రీ కొట్నాల లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు సీజీఎఫ్ నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారు.

# రోగులు సంతృప్తి పడేలా వైద్యులు పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఐవిఆర్ఎస్ సర్వేలో వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో సవరిం చుకుని సేవల్ని మెరుగుపర్చుకోవాలని మంత్రి సూచిం చారు. ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక అమలు విషయంలో కొంతమేర ప్రగతి కనిపించినప్పటికీ మరింత పటిష్ఠంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో స్ట్రెచర్లు, వీల్ చెయిర్లు లేక గర్భిణులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొవడం వంటి చిన్న చిన్న సమస్యల పట్ల దృష్టి సారించాలన్నారు.

ఉదయం రోగుల్ని ఏ డాక్టరైతే చూస్తారో టెస్ట్ ల రిపోర్టులొచ్చాక సాయంత్రం అదే డాక్టర్ చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదులాధారంగా సేవల్ని మెరుగుపర్చేందుకు సూపరెం టెండెంట్లు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, పేద రోగులు సంతృప్తి చెందేలా సేవలందించే విషయంలో ఏ మాత్రం తాత్సారం ఉండకూడదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ సర్వే ఆధారంగా సేవల్ని ఎంతమేరకు మెరుగుపర్చగలమనేది దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో సేవల విషయంలో సూపరెంటెం డెంట్లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇ-హెల్త్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఇహెచ్ ఆర్) అందుబాటులోకొస్తే సేవలు మరింత సులభతరమవుతాయన్నారు. వైద్య విద్యా సంచాలకులు (డిఎంఇ) డాక్టర్ నరసింహం వర్చువల్ గా పాల్గొన్నారు.

## ఏపీలో ఎడ్యుకేషన్ మినిస్టర్స్
# కాంక్లేవ్ అవసరం

**మొదటి పేజీ తరువాయి..**

2025-26 బడ్జెట్‌లో ఆంధ్రాకు అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు. వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. పిఎం శ్రీ ఫేజ్ -1,2 లలో కలిపి ఎపిలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయి. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ - 3 పిఎం శ్రీలో మంజూరు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. ఏపీలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్దఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు, లైబ్రరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.330 కోట్లు మంజూరు చేయండి. కర్నూలు అబ్దుల్ కలాం ఉర్దూ యూనివర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలకు చెరో రూ. 50 కోట్లు, రాష్ట్రంలో 10 మహిళా కళాశాలల ఏర్పాటుకు రూ.150 కోట్లు, రెండు మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రూ.30కోట్లు, రూ. 250 కోట్లతో ఎఐ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

నాలుగు మేజర్ యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు రూ. 20 కోట్ల చొప్పున 80 కోట్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు రూ.50 కోట్లు, ఎంపిక చేసిన యూనివర్సిటీల్లో ఇంటర్నేషనల్ స్టూడెంట్ హాస్టల్స్ నిర్మాణానికి రూ. 80 కోట్లు, యూనివర్సిటీ హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదలకు రూ.180 కోట్లు మంజూరు చేయండి. రీసెర్చి, ఇన్నొవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ హబ్ గా ఏపీని తీర్చిదిద్దేందుకు పూర్వోదయ పథకం కింద మొత్తంగా రూ.5,684 కోట్లు మంజూరు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ కోరారు.

# నరసరావుపేట గెలుపు కార్యకర్తలకు అంకితం

- పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండ గౌరవం కల్పిస్తాను.
- పార్టీ నాయకుల కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది.
- అందరి సహకారంతోనే కష్టపడి పనిచేస్తున్న కష్టపడిన కార్యకర్తలను ఆదుకుంటాను.
- రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం మ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు.




**నరసరావుపేట, మహానాడు:** నరసరావుపేట పట్టణంలో జామిందర్ ఫంక్షన్ హాల్ నందు నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు హాజ రయ్యారు. అనంతరం అన్న ఎన్టీఆర్ కోడెల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఆవిర్భావించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్న గారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందానిన్నారు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక వైపు పార్టీ బలోపేతం కావడంతో పాటు మరొక వైపు రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా 7 నెలలలో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేశారన్నారు DSC మొట్టమొదటి సంతకం అమరావతి పునర్నిర్మాణం దావోస్ పర్యటనలో 6లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందలు చేసుకోవడం రోడ్ల మరమ్మత్తులు ప్రతి ఇంటికి మంచి నీరు అందించడం అన్న క్యాంటీన్ ఏర్పాటు పెన్షన్ పెంపుదల ఇంటి వద్దకే అధికారులు వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం సకాలంలో ఉద్యోగస్తులకు జీతాలు అందించటం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సామాన్యుల వద్దకే 166 సేవలు తీసుకురావటం వంటి ఎన్నో కార్యక్రమలు చేయడం గురించి వివరించారు రాష్ట్రంలో కోటిపై చిలుకు సభ్యత్వాల నమోదు కార్యకర్తల కృషి అనిన్నారు నరసరావుపేటలో కొన్ని దాఫాలుగా ఎగరని పార్టీ జెండాను ఎగరావేసిన గెలుపును పార్టీ కార్యకర్తలకు అంకితం అన్నారు పార్టీ కోసం కష్టపడినా నాయకులకు కార్యకర్తలకు గౌరవం కల్పిస్తానన్నారు పార్టీ నాయకుల కార్యకర్తల రుణం తీర్చుకోలేను అన్నారు అందుకే అందరి సహకారంతో తాను కష్టపడి రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నట్లు తెలియజేశారు.

కష్టపడిన కార్యకర్తలను ఆదుకుంటా నన్నారు. అదేవిదంగా ముఖ్యంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కృష్ణ -గుంటూరు జిల్లాల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను నరసరావుపేట నుండే గెలుపును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పరిశీలికులు మన్నవ మోహనకృష్ణ రాష్ట్ర గ్రంథలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు వేల్పుల సింహాద్రి యాదవ్ మానుకొండ శివప్రసాద్ కపిలవాయి విజయకుమార్ కొల్లి బ్రహ్మయ్య జనర్దన్ బాబు మన్నన్ షరీఫ్ పులుకూరి జగ్గయ్య బండారుపల్లి విశ్వేశ్వరరావు మీరవాలి మొండితోక రామారావు పులిమి రామిరెడ్డి వాసిరెడ్డి రవీంద్ర కుంపటి రవి పల్లెల నాగిరెడ్డి గడిపార్తి సురేష్ చింతిరల బాలు గూడూరి శేఖర్ షైక్ రాఫీ షైక్ మబు కంద్రతి సాంబయ్య మెహర్ కుమ్మేత కోటిరెడ్డి శాఖమూరి మారుతీ వడ్లమూడి కిషోర్ పునాటి శ్రీనివాసరావు మెట్టు వెంకటేశ్వరెడ్డి వనమా శివ అత్తులూరి సుబ్బు యంపారాల ఖాసీం గిద్దల వెంకటేశ్వర్లు సునిల్ రాజు జల్లపల్లి శేషమ్మ కనుమూరి లక్ష్మి కదం నాగజ్యోతి మానుకొండ జాహ్నవి దాసరి ఉదయశ్రీ మొగలిపువ్వు నాగలక్ష్మి కోరిటాల బిందు నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే ఆలపాటికి భారీ మెజార్టీ

- మంత్రి నాదెండ్ల



**తెనాలి, మహానాడు:** గుంటూరు-కృష్ణ జిల్లాల ఎన్డీయే కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యత తీసుకోవాలని నాయకులకు, కార్యకర్తలకు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి తెనాలి నియోజవర్గంలో నాకన్నా ఎక్కువ మెజారిటీ రావాలి.. జనసేన తరపున ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా, నియోజకవర్గ మండల స్థాయిలో ప్రతి ఒక్కరు అందరిని కలుపుకొని కష్టపడి పని చేయాలని కోరారు.

# 2.0 జగన్మోహన్ రెడ్డికి లాస్ట్ వెర్షన్..

- రూ. వేల కోట్లు సంపాదించినా తృప్తి లేని జగన్!
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సర్వేపల్లి, మహానాడు:**

2.0 జగన్మోహన్ రెడ్డికి లాస్ట్ వెర్షన్ కాబోతోంది.. ప్రజలు ఇక ఆయన్ని నమ్మే ప్రసక్తే లేదు.. టీడీపీ కూటమి ప్రభుత్వంతో ప్రజలకు భరోసా.. కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరని జగన్ 2.0పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. నలుగురు ఉండే కుటుంబానికి లక్షల చదరపు అడుగుల ప్యాలెస్ లు ఎందుకో? తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న జగన్ మా సంగతి చూస్తానంటే నవ్వొస్తోంది. 16 నెలలు జైల్లో తోడున్న ఏ2 విజయసాయిరెడ్డే వదిలేస్తే ఇక జగన్ ని నమ్మేదెవరు? అని అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. లండన్ నుంచి దిగగానే జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి.

ఇక నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారుల సంగతి చూస్తాడంట. జగన్ 2.0 కాస్తా '.5'గా మారిపోతుందేమో...ఇది వైసీపీ లాస్ట్ వెర్షన్ కాబోతోంది. వ్యవస్థలన్నింటిని నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉంది.

మైనింగ్ శాఖతో పాటు కీలక వ్యవస్థలన్నీ జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కాళ్ల కింద నలిగిపోయాయి. ప్రతి అంశంలోనూ దోపిడీ చేసి ప్యాలెస్ ల మీద ప్యాలెస్లు కట్టుకున్నాడు. జగన్ రెడ్డి కాళ్ల కింద నలిగిపోయి రాష్ట్రం నాశనమైపోయింది. ఇప్పుడు 2.0 పేరుతో కొత్త నాటకానికి తెరలేపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకొస్తున్నారు.

జగన్ రెడ్డి పాలనలో జరిగిన అరాచకాన్ని చూసి ఇంకా కొందరు ఇన్వెస్టర్లు భయపడే పరిస్థితి ఉంది. నా జీవితంలో నాపై ఒక్క క్రిమినల్ కేసు కూడా లేదు..ప్రజా సమస్యలపై వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఎదుర్కొన్నా ఏనాడు కేసులు పెట్టే ప్రయత్నం చేయలేదు. మొన్న వైసీపీ పాలనలో చంద్రబాబు నాయుడు నుంచి సామాన్య కార్యకర్తల వరకు అందరిపై కేసులు పెట్టి జైళ్లకు పంపించారు. కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరు. ఎన్టీఆర్ ట్రస్ట్, సంక్షేమ నిధి, ప్రమాద బీమా పథకం ద్వారా ఎందరో కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు..వారి బిడ్డలను చదివిస్తున్నారు. బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ద్వారా పేదలకు వైద్యం అందిస్తున్నారు.

చంద్రబాబు నాయుడు సీఎం కాగానే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారు. వైసీపీ కార్యకర్తల గురించి జగన్మోహన్ రెడ్డి ఏ రోజైనా పట్టించుకున్న పాపాన పోయాడా? లోకేష్ కార్యకర్తల సంక్షేమం గురించి కొత్త ఆలోచనలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్యాలెస్ లు కట్టించుకుంటున్నాడు. డబ్బు, ఆస్తుల మీద అంత మోజు ఎందుకో... బెంగళూరు యల్లహంకలో 29 ఎకరాల్లో ప్యాలెస్, హైదరాబాద్ లో లోటస్ పాండ్, కడప, ఇడుపులపాయ, పులివెందుల, తాడేపల్లిలోనూ విలాసవంతమైన ప్యాలెస్‌లు!



ముందు ఆయన సంగతి ఆయన చూసుకోవాలి..వైసీపీ కనుమరుగు కాకుండా చూసుకోవాలని హితవు పలుకుతున్నాం. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రం ఏ గతి పాలైందో ప్రజలు చూశారు..ఈ రోజు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎలా ప్రగతిపథంలో నడుస్తుందో చూస్తున్నారు. వైసీపీ మొత్తం ఖాళీ అయిపోతోంది.. కీలకమైన రాజ్యసభ సభ్యులందరూ ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.

2.0 పేరుతో కథలు చెప్పడం, బెదిరించడాలు మానుకోమని జగన్మోహన్‌రెడ్డికి హితవు పలుకుతున్నాం. సీఎంగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఒక క్యాలెండర్ విడుదల చేశాడు. జనవరిలో ఇసుక దోపిడీ, ఫిబ్రవరిలో లిక్కర్ పాలిటిక్స్, మార్చిలో వందల కోట్లు దండుకునే పథకాలు, ఏప్రిల్ చంద్రన్న బీమాను ఆపడం, మేలో ఇండస్ట్రీస్ ను తరిమేయడం, జూన్ లో ఉద్యోగులకు వేధింపులు, జూలైలో అన్న క్యాంటీన్ల మూత, ఆగస్టులో పోలవరం క్లోజ్, సెప్టెంబరులో ప్రభుత్వ ఆస్తుల తనఖా, అక్టోబర్ లో జల్సా పథకాలు, నవంబరులో సొంత తల్లి, చెల్లికి వేధింపులు, డిసెంబరులో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడం. ఇవి రాష్ట్రంలో జనవరి నుంచి డిసెంబర్ వరకు జగన్ రెడ్డి చేసిన ఘన కార్యాలు! ఎన్ని వేల కోట్లు సంపాదించినా జగన్మోహన్ రెడ్డికి తృప్తి లేదు.



## పట్టభద్రుల గళాన్ని బలంగా
# వినిపించే సత్తా ఆలపాటికే ఉంది

-ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో పట్టభద్రుల గళాన్ని బలంగా వినిపించే సత్తా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఉందని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ పశ్చిమ నియోజకవర్గం నుండి ఇస్తామని, 30 వేల కు పైగా ఓట్లు నియోజకవర్గంలో నమోదు అయ్యారని, మెజారిటీ కూడా అదే స్థాయిలో ఉండబోతున్నదని ప్రకటించారు. నియోజకవర్గంలోని ఎన్డీయే కూటమి నేతలు సిద్ధం అవ్వాలని మాధవి పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు పొడపాటి తేజస్వి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారనడానికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడమే నిదర్శనమన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా మాధవిని ప్రకటించినప్పుడు ఏవిధంగా అయితే పనిచేసి 50 వేలకు పైగా మెజార్టీ వచ్చేలాగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేశారో అదే విధంగా ఇప్పుడు తమ సత్తా నిరూపించుకోవాలని కోరారు. అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... పశ్చిమ నియోజకవర్గంలో అత్యధిక పట్టభద్రులు ఓటర్లుగా చేరారు. దాదాపు 40% మహిళా ఓటర్లుగా ఉన్నారు. వీరందరూ కచ్చితంగా కూటమికే మద్దతు ఇస్తారు. సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలకు రక్షణ ఇచ్చే ఎన్డీయే కూటమికి అండగా నిలవాలని, ఈ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఇది పార్టీ ప్రతిష్ఠతకు సంబంధించిన విషయమని ఆలపాటి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్ర, కనకాచారి, కనపర్తి శ్రీనివాస్, మానుకోండ శివ ప్రసాద్‌లు ప్రసంగిస్తూ... ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను ఐకమత్యంగా గెలిపించుకుంటామని ధీమా



వ్యక్తం చేశారు. గాదె వెంకటేశ్వరావు, బోనబోయిన శ్రీనివాసరావు, ఆళ్ళ హరి, అంబేద్కర్ లు మాట్లాడుతూ... జనసేన, బిజెపి తరపున అలపాటికి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి జనసేన, బిజెపి నాయకుడు, కార్యకర్త క్షేత్ర స్థాయిలో పనిచేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా పనిచేస్తామని హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, కసుకుర్తి హనుమంతరావు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వర ప్రసాద్, అడకా పద్మావతి, తేలుకుట్ల హనుమాయమ్మ, మానం పద్మ శ్రీ, శ్రీవల్లి, అందుగుల సంతోష్, నిమ్మల రమణసాదు రాజేష్, రావిపాటి సాయికృష్ణ, తిలక్ బాబు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెదఎత్తున పాల్గొన్నారు.





అండర్-19 ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన త్రిషను అభినందించిన ముఖ్యమంత్రి భవిష్యత్‌లో దేశం తరుపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. క్రికెటర్ త్రిషకు కోటి రూపాయల నజరానా ప్రకటించారు. అండర్ 19 వరల్డ్ కప్ టీం మెంబర్ తెలంగాణకు చెందిన ధృతి కేసరికి 10 లక్షల రూపాయల నజరానా ప్రకటించిన సీఎం. అండర్ 19 వరల్డ్ కప్ టీం హెడ్ కోచ్ నౌషీన్,ట్రైనర్ షాలినికి పది లక్షల చొప్పున నజరానా ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, సీఎం సెక్రటరీ షానవాజ్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025




# ఏపీలో కొత్తగా నేషనల్ హైవే!

◆ పిడుగురాళ్ళ మీదుగా హైదరాబాద్‌కు కనెక్టవిటీ

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేల పనులు పరుగులు పెడుతున్నాయి. వీటి నిర్మాణాలతో పలు జిల్లాల్లో రూపురేఖలు మారుతున్నాయి. కోస్తాలో కీలకమైన వాడరేవు- పిడుగురాళ్ల జాతీయ రహదారి పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ 167ఏ నేషనల్ హైవే నిర్మాణ పనులు బాపట్ల జిల్లా పర్చూరు మండల పరిధిలో జరుగుతున్నాయి. ఈ మేరకు పర్చూరును అనుసంధానం చేస్తూ కారంచేడు మీదుగా వాడరేవు వరకు రోడ్డు నిర్మాణం పనుల్లో వేగం పెరిగింది. ఈ హైవే నిర్మాణంతో పాటుగా కల్వర్టులు, ఫ్లైఓవర్‌ల పనులు చేపట్టారు.

167ఏ హైవేలో వాడరేవు - పిడుగురాళ్ల వరకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలను కనెక్ట్ జరుగుతోంది. హైదరాబాద్ నుంచి వాడరేవు రవాణాకు ఉపయోగంగా ఉంటుందని, మోటుపల్లి, పెద్దగంజాం ప్రాంతానికి ఏడు కిలోమీటర్ల దూరంలోనే రైల్వే ట్రాక్ కూడా ఉండడం కూడా కలిసొస్తుంది అంటున్నారు. ఈ హైవే నిర్మాణంతో తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ మధ్య రవాణా మరింత సులభతరం కానుంది. చీరాల ప్రాంతంలో వాడరేవు ఉండడంతో పర్యాటన రంగం కూడా అభివృద్ధి చెందుతుంది అంటున్నారు. వాణిజ్య వ్యాపారాల సైతం హైవే నిర్మాణంతో మరింత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. అలాగే ఈ హైవే హైదరాబాద్ (అద్దంకి- నార్కెట్‌పల్లి)కు కూడా కనెక్ట్ అవుతోంది.

నేషనల్ హైవే 167-A విస్తరణ ప్రాజెక్ట్ వాడరేవు-పిడుగురాళ్ల మధ్య నాలుగు లేన్లుగా చేపట్టారు. 85 కిలోమీటర్లకుపైగా ఈ జాతీయ రహదారి నిర్మాణం కోసం రూ.1,064.24 కోట్ల వ్యయం అవుతోందని అంచనా వేశారు. నెకరికల్లు దగ్గర అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్, చీరాల దగ్గర నేషనల్ హైవే 216, చిలకలూరిపేట దగ్గర నేషనల్ హైవే 16కి అనుసంధానం చేస్తున్నారు.

వాడరేవు నుంచి ఈపురుపాలెం వరకు 18 కిలో మీటర్లు కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. పర్చూరు, తిమ్మరాజుపాలెం, చిలకలూరిపేట దగ్గర బైపాస్‌లు ఉంటాయి. ఈ హైవేతో చీరాల నుంచి సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహంతో పాటుగా బాపట్ల-ఓడరేవు మధ్య బీచ్ టూరిజం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. కోస్తా జిల్లాలకు కనెక్టివిటీ.. ట్రాఫిక్ తగ్గించడానికి, కనెక్టివిటీ మెరుగుపర్చడానికి బైపాస్‌లు, సర్వీస్ రోడ్లు, బ్రిడ్జిలు ఉన్నాయి.



మరోవైపు ఈ 167ఏ వాడరేవు-పిడుగురాళ్ల హైవేలో కీలకమైన నరసరావుపేట బైపాస్ సర్వే మొదలైంది. భూసేకరణ కూడా నరసరావుపేట బైపాస్ మినహా మిగతా అన్నిచోట్లా పూర్తికాగా.. అలైన్‌మెంట్ మార్చాలని కొందరు రైతులు కోరారు.

కానీ, జాతీయ రహదారి అథారిటీ అధికారులు మొదటి నుంచి వ్యతిరేకంగానే ఉన్నారు. డీపీఆర్‌కు అనుగుణంగానే కేసానుపల్లి, జొన్నలగడ్డ, రావిపాడు మీదుగానే బైపాస్ నిర్మించేలా ముందుకెళ్తున్నారు. ఈ మేరకు సర్వే పనుల్లో బిజీగా ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పాస్టర్లు!

◆ వాట్సాప్ మెస్సేజ్‌లతో ఖాళీ అవుతున్న బ్యాంకు ఖాతాలు



**అమరావతి, మహానాడు:** సైబర్ నేరగాళ్లు ఆంధ్రాలోని పాస్టర్ల ఫేస్ బుక్, వాట్సాప్ గ్రూపులులను హ్యాక్ చేసి, సొమ్ములు దోచుకుంటున్నారు. ఈ మేరకు జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్, చైర్మన్, ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. క్రైస్తవ పాస్టర్లకు వాట్స యాప్ గ్రూపులో ఉన్నాయి. వాటిలో మిగతా వారిని కూడా చేరమని ఇన్విటేషన్ లింకు, పబ్లిక్ గా ఇతర గ్రూపులలో, ఫేస్ బుక్ లలో పెడుతున్నారు, ఆ లింకు ద్వారా సైబర్ నేరగాళ్లు వాట్స యాప్ గ్రూపులలో జాయిన్ అయిన తర్వాత, గ్రూపులో ఉన్న పాస్టర్లకు ఫోన్ చేసి జూమ్ లో ప్రార్థన మీటింగ్ కండక్ట్ చేస్తున్నాం. దానిలో మీరు ప్రసంగం చేయాలి. జూ మీటింగులో జాయిన్ అవ్వటానికి, ఆరు అంకెల కోడ్ పంపించాం.. దానిని చెప్పండి అని అడుగుతున్నారు.

పాస్టర్ ఆరు అంకుల్ కోడ్ చెప్పిన వెంటనే, పాస్టర్ వాట్సాప్ యాప్ అకౌంట్ హ్యాక్ అవుతుంది. ఆ వెంటనే, పాస్టర్ వాట్సాప్ గ్రూప్లో మెంబర్స్‌గా ఉన్న వారి ఫోన్‌కి, పాస్టర్ వాట్సాప్ నంబర్ నుంచి పాస్టర్ మెసేజ్ పంపించినట్టుగా ఒక సందేశం వెళుతుంది. నేను చాలా ఆపదలో ఉన్నాననో, నాకు తెలిసిన వారు ఆపదలో ఉన్నారనో ఒక మూడు వేల రూపాయలు ఫోన్ పే ఈ నంబర్‌కి చెయ్యండి. నేను మరలా మీకు వేసేస్తానని సైబర్‌నేరగాళ్లు మెసేజ్‌లు పంపిస్తున్నారు.

పాస్టర్ వాట్సాప్ నంబర్ నుంచే మెసేజ్ రావడంతో చాలామంది డబ్బులు పంపిస్తున్నారు. పాస్టర్లు టార్గెట్‌గా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల ద్వారా విజృంభిస్తున్నారని జోసెఫ్ మోసిగంటి తెలిపారు. ఈ పరిస్థితుల దృష్ట్యా పాస్టర్లు, క్రైస్తవ సమాజం అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.



## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం విజయం కోసం కృషి చేయాలి

**పెరవలి, మహానాడు:**
పెరవలి మండలం కానూరులో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పెరాబత్తుల రాజశేఖరం ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సమావేశం జరిగింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం విజయం కోసం ఎన్నికల ప్రచారంలో అనుసరించవలసిన వ్యూహాలపై నిడదవోలు నియోజక వర్గ తెలుగుదేశం, జన సేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు వక్తలు సూచనలు చేశారు.

సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ శాఖ, తూర్పుగోదావరి జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి. నిడదవోలు శాసన సభ్యుడు కందుల దుర్గేశ్, రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ



అధ్యక్షుడు కె. ఎస్. జవహర్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ స్టేట్ ఉపాధ్యక్షుడు బూర్లగడ్డ వేదవ్యాస్, ఎమ్మెల్సీ రెగ్యులర్ పరిశీలకుడు డీవీవీ సత్యనారాయణ,



ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ, నిడదవోలు మాజీ శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు టిక్కి నాగేంద్ర పాల్గొన్నారు.



## ఉద్యోగులకు అన్ని రకాల బకాయిలు చెల్లించాలి

◆ ఏపీ జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు డిమాండ్

**విజయవాడ, మహానాడు:**
గత సార్వత్రిక ఎన్నికలలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు బలంగా కోరుకొని అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొని కూటమి ప్రభుత్వం విజయానికి ప్రభావవంతమైన పాత్ర వహించారని, ఈ ప్రభుత్వం ఏర్పా టైన తర్వాత మొదటి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం బుధవారం ఘనంగా జరుపుకొంటున్నామని ఏపీ జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. చైర్మన్ అధ్యక్షతన బుధవారం ఇక్కడి రెవెన్యూ భవన్ లో ఏపి జెఎసి అమరావతి ఎనిమిదో రాష్ట్ర సర్వసభ్య సమావేశం కోలాహలంగా జరిగింది.

రాష్ట్ర సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ జెండా ఎగురవేసి, వందల మంది సభ్యుల మధ్య ఏపీ జేఏసీ అమరావతి జెండాను బొప్పరాజు ఎగురవేశారు. తర్వాత అసోయేషన్ ప్రతినిధుల మధ్య ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది.

అనంతరం చైర్మన్ మాట్లాడారు. కూటమి మేనిఫెస్టోలో పొందుపరిచిన ఐ.ఆర్ ఇప్పటిదాకా విడుదల చేయకపోవడం, కనీసం ఖాళీ అయిన స్థానంలో 12వ పీఆర్సీ కమిషనర్‌ను నియామకం చేయకపోవడం, ప్రభుత్వం అధికారికంగా అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రూ. 21,000 కోట్లు రావలసిన బకాయిల గురించి కనీసం ఇప్పటి వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించకపోవడం ఆవేదన కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఏపిజేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు మాట్లాడుతూ సంస్థాగతంగా ఏపీ జేఏసీ అమరావతిని మరింత బలోపేతం చేయాలని అందుకు చైర్మన్, ఇతర రాష్ట్ర నాయకులతో కలిసి జిల్లా వారి కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అలాగే అవసరమైన డిపార్ట్మెంట్ సంఘాలకు గుర్తింపుని, ఆయా రాష్ట్ర సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఉద్యోగులు పనులకు హాజరయ్యేలా ప్రత్యేక సెలవలు 21 రోజుల నుండి 50 రోజులకు పెంచాలని, అనేక రాష్ట్ర సంఘాల నాయకులకు ఇస్తున్న ఓడీలను రివ్యూ చేయాలని కోరారు. అర్హత గల సంఘాలకు ఓడీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చ అనంతరం పలు తీర్మానాలు ఆమోదించారు.

ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, కోశాధికారి కనపర్తి సంగీతరావు తోపాటు చైర్మన్‌లు పీవీ రమణ, జనుకుల శ్రీనివాసరావు, పీఎస్ఎస్ఎన్ శాస్త్రి, జి.శివానందరెడ్డి, సంసాని శ్రీనివాసరావు, యస్.మల్లేశ్వరరావు, రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాజేష్ తో పాటు స్టేట్ ఉమెన్ కమిటీ చైర్ పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, క్యాపిటల్ సిటీ చైర్మన్ ఆర్.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి మందపాటి శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతుల్ని కేంద్రం తక్షణమే ఆదుకోవాలి

◆ మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:**
పెరిగిన సాగువ్యయం.. ధరల పతనంతో మిర్చి రైతులు నష్టాలబారిన పడి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గతం కంటే ఈ ఏడాది మిరప సాగు విస్తీర్ణం లక్ష ఎకరాలు తగ్గినప్పటికీ, ఉన్న పంటకు కూడా సరైన గిట్టుబాటు ధర లేనందున నష్టాలు చవిచూస్తున్నారు అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత సీజన్లో దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, పెట్టుబడి వ్యయం రెట్టింపై ఎకరాకు లక్షన్నర వరకు నష్టపోతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, ఏపీలో ప్రధాన వాణిజ్య పంట సాగుచేసే రైతుల్ని కేంద్రం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పొగాకు, స్పైసెస్ బోర్డు మాదిరే ప్రత్యేక మిర్చి బోర్డు ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఉన్న మిరప రైతుల్ని ఆదుకునేదిశగా కేంద్రం అడుగులేయాలని కోరారు.

భారత్ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే మిర్చి, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా సాగయ్యేలా కేంద్రం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. అలానే మిర్చిరైతులకు నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించి, తక్కువ పెట్టుబడితో, నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి సాధించేలా నూతన సాగు విధానాల వైపు



మళ్లించాలి. దానివల్ల ఎగుమతులు పెరిగి, రైతులకు మంచి ధర లభించడమేగాక, అంతర్జాతీయ విపణిలో భారత మిర్చి విక్రయాలు ఊపందుకుంటాయి.

పంట సాగు చేసేటప్పుడు ధర బాగానే ఉంటున్నా, చేతికొచ్చే సమయానికి తగ్గిపోవడం రైతుల్ని కలవరపరుస్తోంది. మార్కెట్ హెచ్చుతగ్గులు.. వ్యాపారుల మాయాజాలంపై కూడా కేంద్రప్రభుత్వం దృష్టి పెట్టాలి. అవసరమైతే ప్రత్యేక చట్టాలతో రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



## రేపు భీమవరంలో మదర్ నెస్ ఆసుపత్రి ప్రారంభం

◆ డైరెక్టర్ వంశీ శివరామరాజు

**భీమవరం, మహానాడు:** భీమవరం జేపీ రోడ్డులోని పాత బిజెపి కార్యాలయం ఎదురుగా ఈనెల ఏడోతేదీన మదర్ నెస్ ఆసుపత్రిను ప్రారంభిస్తున్నామని, మదర్ నెస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్, శిశువు, చిన్న పిల్లల వ్యాధుల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ .వంశీ శివరామరాజు వెల్లడించారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక వైద్యం గ్రామీ ణులకు సైతం అందుబాటులోకి తీసుకొని రావాలని మదర్ నెస్ ఆసుపత్రి భీమవరంలో ప్రారంభిస్తున్నామని, వంధ్యత్వం (సంతాన లేమి) ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోందని, మా ఆసుపత్రిలో వంధ్యత్వానికి ప్రపంచస్థాయి చికిత్స అందించడమే మా లక్ష్యమని అన్నారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ వైద్య విద్యలో గోల్డ్ మెడలిస్ట్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ వైద్య నిపుణులు డాక్టర్ కె.మానస శ్రావ్య మాట్లాడుతూ పసి ప్రాణాలు రక్షణే మా ధ్యేయమని, శిశు మరణాలు అరికట్టాలనే లక్ష్యంతో ఈ సంకల్పం తీసుకున్నామని తెలిపారు.

సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పీవీ చైతన్య వర్మ, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ రేడియాలజీ డాక్టర్ వి.దుర్గామౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీమాధురీ బట్టు, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ పి.వంశీ కృష్ణంరాజు, డాక్టర్ పంచల సందీప్, డాక్టర్ గోకుల్ నాథ్ తదితరులు మాట్లాడారు.

## మాజీ మంత్రి విడదల రజినిపై కేసు నమోదుకు హైకోర్టు ఆదేశం



**అమరావతి, మహానాడు:** సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నిస్తున్నానని 2019లో పోలీసులు అయిదు రోజులపాటు చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్ర హింసలకు గురిచేశారని చిలకలూరిపేటకు చెందిన ఐటీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఆరోపించారు. ఈ ఘటనపై ఇటీవల పలు మార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో కోటి హైకోర్టును ఆశ్రయించినట్టు టీడీపీ కార్యకర్త కోటి మీడియాకు బుధవారం తెలిపారు. కోటి ఫిర్యాదుతో మాజీ మంత్రి విడుదల రజినితో పాటు ఆమె పీఏలు దొడ్డా రామకృష్ణ, ఫణి, అప్పటి సీఐ సూర్యనారాయణలపై కేసు నమోదు చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. రెండు వారాల్లోగా కేసు నమోదు చేసి వివరాలు పంపాలని పల్నాడు పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



తమకు విప్‌లుగా అవకాశమిచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన.. శాసన మండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.. శాసన సభలో పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గౌడ్.. ఈ సందర్భంగా వారికి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.





# ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ అవశ్యం

◆ కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్‌ని కోరిన మంత్రి లోకేష్

**న్యూఢిల్లీ:** కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని చెప్పారు.

కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్ కు తెలిపారు. గత పాలకుల అనాలోచిత విధానాలతో రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందని అంటూ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025 ||



# ఏపీలో ఎన్‌సిసి డైరక్టరేట్‌ను ఏర్పాటు చేయండి

◆ కేంద్ర మంత్రి రాజ్ నాథ్‌కు మంత్రి లోకేష్ వినతి



మైక్రో లైట్లను అందించండి. నూరుశాతం కేంద్రం నిధులతో ఐదు ఏక్ భారత్ – శ్రేష్ట భారత్ కేంద్రాలను మంజూరు చేయాలని మంత్రి లోకేష్ కోరారు.

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఎన్ సిసి మౌలిక సదుపాయాల వృద్ధి ద్వారా ఏపీలోని క్యాడెట్లకు మెరుగైన అవకాశాలను కల్పించేందుకు సహకారం అందించాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కోరారు. ఢిల్లీలోని రాజ్ నాథ్ నివాసంలో మంత్రి లోకేష్ ఆయనను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎన్‌సిసి గ్రూపులు, 43 యూనిట్ల పరిధిలో 75వేలమందికి పైగా క్యాడెట్లు ఉన్నారు.. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ సిసి డైరెక్టరేట్ తెలంగాణాలో ఉండిపోయింది.

ఏపీలో ప్రత్యేకంగా ఎన్ సిసి డైరక్టరేట్ ను ఏర్పాటు చేయండి. ఏపీ రాజధాని అమరావతిలో ఇందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఏపీలో ఎన్ డైరక్టరేట్ ఏర్పాటుకు రూ.25కోట్ల నిధులతోపాటు అడిషనల్ డిజి ర్యాంకు అధికారి, ఇతర సిబ్బందిని నియమించండి. ఏపీలోని 5 ఎన్ సిసి గ్రూపు హెడ్ క్వార్టర్స్ లో ఎన్ సిసి ట్రైనింగ్ అకాడమీలను ఏర్పాటు చేయండి. ఇందుకోసం రూ. 25 కోట్ల నిధులు అవసరం. అత్యధిక తీర ప్రాంతం గల ఏపీలో ప్రస్తుతం ఉన్న 43 ఎన్ సిసి యూనిట్లను అప్ గ్రేడ్ చేయండి. అవసరమైన చోట అదనపు నేవల్ ఎన్ సిసి యూనిట్లు మంజూరు చేయండి. ఏపీలో ఎన్ సిసిని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని టెక్నికల్ స్క్వాడ్రన్లను ఫ్లయింగ్ యూనిట్లుగా మార్చి, ప్రతి స్క్వాడ్రన్ కు

## అమెరికాలో 7 లక్షల మంది భారతీయులు అక్రమంగా నివాసం!




వాషింగ్టన్: అమెరికాలో 7 లక్షల 25 వేల మంది భారతీయులు అక్రమంగా ఉన్నట్టు అక్కడి ప్రభుత్వం గుర్తించింది. అమెరికాలో మనవాళ్లు మూడో అతి పెద్ద ఇల్లీగల్ ఇమ్మిగ్రెంట్స్ సమూహంగా ఉన్నారు. వీళ్లతో పాటు ఇక అమెరికాలో శరణు కోరే శరణార్థులకు కూడా, ఈ గెంటివేతల కార్యక్రమం నుంచి మినహాయింపు ఇవ్వడం లేదు. అంతా బ్యాక్ టు భారత్ అనాల్సిందే అంటున్నారు అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్. అయితే భారత ప్రభుత్వానికి సమాచారం ఇచ్చిన తరువాతే వాళ్లను వెనక్కి పంపాలని నిర్ణయించారు.

# వైసీపీ... ఏ బీసీ బిడ్డను పలకరించినా చెప్పులతో స్వాగతం

◆ ఆ రోజులు అతి దగ్గరలో ఉన్నాయి

◆ బీసీలకు జగన్ పెట్టరు... కేసులతో పెట్టనివ్వరు

◆ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మండిపాటు



మంగళగిరి, మహానాడు:

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక బీసీలను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నారు. కుల వృత్తుల్ని ప్రోత్సహిస్తున్నారు. కల్లు గీత మీద ఆధారపడ్డ కులాలైన గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, శ్రీశైన, యాత కులాలకు ఆర్థికంగా వారికి పరిపుష్టినందిస్తూ వారి అభివృద్ధికై మంచి అవకాశాలు కల్పించారు. జీవో నెంబర్ 13 ద్వారా కల్లు గీత కులాలకు మద్యం షాపుల్లో 10 శాతం వాటా ఇచ్చి గీత కులాల్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు.

330 షాపులు ఈ రాష్ట్రంలో గీత కులాలకు కేటాయిస్తే దాన్ని వైసీపీ నాయకులు ఓర్వలేకపోయారు. వాటిమీద కేసులు వేశారు. టెండర్లు కూడా వేయనీయలేదు. క్యాన్సిల్ చేసుకోండి లేకుంటే మీ డబ్బులన్నీ పోతాయని భయపెడుతున్నారు.

చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉండగా ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరిగిన బీసీల సమావేశంలో తాము కల్లు గీత పనిపైనే ఆధారపడి బతుకుతున్నామని, తమకు అనేక ఇబ్బందులున్నాయని తాటి చెట్లు ఉండడం లేదని, మాకు వ్యాపారంలో అవకాశాలు కల్పించాలని కోరారు. చంద్రబాబు మీకు నేను తోడున్నానని ఆనాడు హామీ ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నప్పుడు కల్లుగీత కార్మికులు తమ గోడు వినిపించుకున్నారు. ప్రభుత్వం వారికి సహాయం చేస్తోందని ఆయన ఆనాడు వారికి భరోసా కల్పించారు. ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. చెప్పిన మాట ప్రకారం గీత కులాలకు మద్యం షాపుల్లో పది శాతం వాటా కేటాయిస్తే.. జగన్ వారి అనుచరులు, పార్టీవాదులు గీత కులాలపై కక్ష గట్టి 20 పిటీషన్లు వేశారని శేషు మండిపడ్డారు. ఈ 20లో 12 పిటిషన్లు వైసీపీకి చెందినవారివే. కక్ష గట్టి పిటిషన్లు వేశారు. అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు అన్న చందాన వారు పెట్టలేదు, చంద్రబాబు పెడుతుంటే పెట్టనివ్వట్లేదు.

అంతకు ముందు ఈ కుల సంఘాలు అనేకసార్లు జగన్ ని కలిసి అనేక విన్నపాలు చేసినప్పటికీ గురించి పట్టించుకోలేదు. కాగా అడ్డు పడుతూ కోర్టులో పిటిషన్లు వేసిన వారిలో వైసీపీకి చెందిన కె. రఘువీర్ ఉన్నారు. ఈయన వైసీపీ నాయకులకు న్యాయ సలహాదారుడు. కూటమి నాయకులపై పిటిషన్లు వేయడమే అతని పని. ఓ మనోహర్ రెడ్డి, వేదుల వెంకటరమణ, పి.మ రమేశ్వరరావు, శ్రీమన్నారాయణ, రత్నాంగ ఫణిరెడ్డి, నాగుల ఐశ్వర్య, కడపకు చెందిన వీఆర్ రెడ్డి, సి. ప్రకాశ్ రెడ్డి, కిరణ్ తిరుమల శెట్టి, జి.ఎల్ నాగేశ్వరరావు వీరందరూ వైసీపీకి చెందినవారే. వీరిలో వైసీపీ పెద్ద నాయకులకు అత్యంత సన్నిహితులు. గుంటూరుకు చెందిన జీఎల్ నాగేశ్వరరావు విజయసాయి, అంబటి రాంబాబుకు దగ్గరివారు.దవైసీపీ ప్రభుత్వం వచ్చాక అర్ధరూపాయి కూడా విదిల్చలేదు.

ప్రజలు ఓట్లు వేసి మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ నాయకులు సిద్ధమయ్యారని శేషు ఆరోపించారు. బీసీలపై కక్ష ఉందని వైసీపీ పెట్టిన కేసులతో అర్థమౌతోంది. ఇదేరీతిన పోతుంటే రేపల్లోలో 14 సంవత్సరాల బాలుడు అమర్నాథ్ గౌడ్ ను కాళ్లు చేతులు కట్టి అమానవీయంగా హింసించారు. ఆ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ కనీస పలకరింపునకు కూడా రాలేదు. అందుకే బీసీలు ఓటు వేయకుండా 11 సీట్లకు ముగించారు. ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజుల్లో 11 సీట్లు కూడా రావు.

పులివెందుల్లో ఘోరీ కట్టడం ఖాయం. టీడీపీ హయాంలో 2014-19లో బీసీల అభ్యున్నతికి చంద్రబాబు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం నయాపైసా కూడా ఖర్చు పెట్టలేదు. అమ్మఒడి, రైతు భరోసా, కాపు నేస్తం బీసీలకు ఇచ్చానని మోసపు మాటలు మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం రూ.38 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టి కులాలను అభివృద్ధి చేస్తోంది. వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారు. అప్పటి వైసీపీ నాయకులు ప్రతిపక్ష నేతల ఇళ్లకు పంపి దాడులు చేయించారు. బూతులు తిట్టించారు.

జోగి రమేష్ లాంటివారిని ఆ కులంవారే ఈసడించుకుంటున్నారు. మా కులంలో పుట్టి కులానికి చెడ్డపేరు తెచ్చాడు. రానున్న రోజుల్లో రోడ్లమీదకు రాక తప్పదు. ఏ బీసీ కాలనీకి వెళ్లినా... ఏ బీసీ బిడ్డను పలకరించినా చెప్పులతో స్వాగతం పలికే రోజులు అతి దగ్గరలో ఉన్నాయి. ఓటుతో కొట్టారు. 151 సీట్లలో 5 పీకేసి 11 మిగిల్చారు. ప్రతి పక్షం లేకుండా చేశారు. అయినా బుద్ధి లేకుండా బీసీలను ఇంకా అణగదొక్కాలని చూస్తున్నారు. బీసీలను అణగదొక్కితే గీత కులాలను ఈ విధంగా ఇబ్బంది పెడితే రానున్న రోజుల్లో ఆ 11 సీట్లు కూడా రావు. బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. గౌడ జాతి బిడ్డలందరూ తీవ్రంగా ప్రతిఘటిస్తారు. వారిని గతంలో తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు.

గతంలో గౌడ కులాలకు చెందిన మద్యం దుకాణాల్ని ఊరికి వంద మీటర్ల దూరంలో పెట్టుకోవాలని చెప్పి నాలుగు వేల దుకాణాల్ని కనుమరుగయ్యేలా చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు గౌడ జాతి వారు చెట్లు ఎక్కితే ఎక్కకుండా అధికారాన్ని ఉపయోగించి వారి జీవితాల్ని నాశనం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, బీసీల ప్రభుత్వం ఎన్ని అడ్డుపుల్లలు వేసిన పది శాతం ఆగదు. బీసీల అభివృద్ధి ఆగదు. వైసీపీని సమాధి కడతామని శేషు హెచ్చరించారు.









# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగడాలు అధికమయ్యాయి...



◆ టీడీపీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

◆ అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించిన పార్టీ నేతలు

మంగళగిరి, మహానాడు:

గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేసే సుంకర హరిబాబు అనే కానిస్టేబుల్ తన వద్ద 20 లక్షల రూపాయలను తీసుకొని తిరిగి ఇవ్వకుండా పదేళ్లుగా తిప్పుకుంటున్నాడని ఆ సొమ్మును ఇప్పించాల్సిందిగా క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన సింగడి శైలజ మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

ఎంతో కష్టపడి ఉన్నత విద్యకై తమ పిల్లలను విదేశాలకు పంపిన తల్లిదండ్రులు గత ప్రభుత్వం విదేశీ విద్యా పథకాన్ని అమలు చేయలేదని, దీంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని.. ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ పథకాన్ని అమలు చేయాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రీవెన్స్ లో విన్నవించుకున్నారు.

పల్నాడు జిల్లా, పెందుర్తి మండలం మిట్టమీద పల్లె గ్రామం అంబటి వెంకటరెడ్డి తన వికలాంగ కుమార్తె పద్మజకు ఉద్యోగం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పట్లో పనిచేసిన ఐ.సాంబశివరావు తన దగ్గర 15 లక్షల రూపాయలు లంచంగా తీసుకొని ఇంతవరకు ఉద్యోగం ఇప్పించలేదని.. ప్రస్తుతం అతను కూడా ఉద్యోగ విరమణ పొందాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన డబ్బులు తిరిగి ఇప్పించాల్సిందిగా గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నారు.

కడప జిల్లా, బద్వేలు మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి సరస్వతి కి చెందిన భూమిని వేరే వ్యక్తి ఆన్లైన్లో నమోదు చేయించుకున్నారని... తన భూమిని తిరిగి తన పేరున ఆన్ లైన్లో నమోదు చేయించాల్సిందిగా వేడుకున్నాడు. ఏలూరు జిల్లా ఉంగటూరు మండలం కొసపాడు గ్రామ సర్పంచ్.. వైసీపీ పరిపాలనలో తీవ్ర అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ప్రతి ఒక్క పనికి లంచం తీసుకుంటూ కోట్లాది రూపాయల సొమ్ము చేసుకున్నారని ఆ గ్రామ ప్రజలు గ్రీవెన్స్‌లో విన్నవించుకున్నారు. సాధ్యమైనంత వరకు జిల్లా అధికారులు వెంటనే అతనిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కొల్లు రమణయ్య అనే వ్యక్తి తన భూమిని అక్రమంగా ఆన్లైన్లో ఎక్కించుకున్నారని.. నకిలీ సర్టిఫికెట్లతో ఈ అన్యాయానికి పాల్పడ్డాడని, ఆన్లైన్ నకిలీ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ నాపై దౌర్జన్యం చేస్తున్నారని, చంపుతామని బెదిరిస్తూ.. నన్ను భయభ్రాంతానికి గురిచేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని తనకు తన భూమిని ఆ వ్యక్తి నుండి ఇప్పిస్తూ రక్షణ కల్పించాలని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురానికి చెందిన కె.రవీందర్ అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో విన్నవించుకున్నాడు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగడాలు అధికమయ్యాయి, అతని బారిన పడనివారే లేరని.. తాను కూడా అతని మోసానికి గురయ్యానని అతని అన్యాయాలకు, ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని తిరుపతికి చెందిన పేద బ్రాహ్మణుడైన మురళీమోహన్ ఫిర్యాదు చేశారు.

కాగా ఈ గ్రీవెన్స్‌లో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ అహ్మద్, టీడీపీ ఉపాధ్యక్షురాలు, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, మాజీ శాసన మండలి సభ్యులు వీవీవీ చౌదరి, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.











జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025

## అద్దాల్లాంటి రోడ్లే కూటమి పనితీరుకు నిదర్శనం

◆ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




**దొండపాడు, మహానాడు:** రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూపు సంతరించుకుంటున్న రోడ్లే కూటమి సర్కారు పనితీరుకు నిదర్శనమని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు అన్నారు. వినుకొండ మండ లంలో జరుగుతున్న తారురోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. వినుకొండ నుంచి కుమ్మరి పాలెం, తిమ్మాయపాలెం, శ్రీరామ్ నగర్, పానకాలపాలెం, దొండపాడు మీదుగా రైతునగర్ వరకు రూ.6.15 కోట్ల నాబార్డు నిధులతో తారురోడ్డు పనులు సాగుతున్నా యి. ఆ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న జీవీ.. నాణ్యత విషయంలో రాజీపడొద్దని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా దెబ్బతిన్న 20వేల కి.మీ. రోడ్లను రూ.861 కోట్ల బాగు చేస్తున్నామన్నారు.

వినుకొండ నుంచి దొండపాడు రోడ్డు 2018లోనే మం జూరు చేసి పనులు మొదలు పెట్టినా మధ్యలో వైసీపీ పాలనలో అంగుళం కూడా ముందుకు కదల్లేదన్నారు. ప్రమాదాలు జరిగి ప్రజలు గాయపడి, ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత పనులు 25 రోజుల్లో పూర్తి అవుతుతాయని.. 10 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరఫున పనిచేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.

## క్యాన్సర్ బాధితునికి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్

◆ సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల సాయం అందజేత




**అమరావతి, మహానాడు:** క్యాన్సర్ వ్యాధితో పోరాటం చేస్తున్న వ్యక్తికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. గుంటూరు జిల్లా ధర్మకోటకు చెందిన గార్లపాటి బ్రహ్మయ్య క్యాన్సర్ వ్యాధి బారినపడి గత కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే మెరుగైన వైద్యానికి సుమారు 5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో ఆదుకోవాలని బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షల ఎల్వోసీ మంజూరు చేసి అండగా నిలిచారు. సాయం కోరిన వెంటనే స్పందించి ప్రాణాలు నిలిపిన మంత్రి నారా లోకేష్ కు బ్రహ్మయ్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## కేంద్ర మంత్రి కుమారస్వామికి లోకేష్ కృతజ్ఞతలు

◆ దేవగౌడ ఆశీస్సులు తీసుకున్న లోకేష్

**న్యూఢిల్లీ:** కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డి కుమార స్వామిని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అక్కడే ఉన్న మాజీ ప్రధాని దేవ గౌడను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు కుమారస్వామికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ ప్రజల సెంటిమెంట్‌తో పాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్ద మనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదతకు పెంపుదలకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మీ చొరవ



శ్లాఘనీయమని అన్నారు. అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు



లభిస్తాయని, ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.




## ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయలో ఏర్పాటు చేసిన ఓటింగ్ కేంద్రలో ఆమె తన ఓటును వేశారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు బుధవారం ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి. ఇందుకు మొత్తం 700 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## 'కుప్పం' అభివృద్ధికి అధికారులతో సీఎంవో సమీక్షలు

**అమరావతి, మహానాడు:**

కుప్పం నియోజకవర్గాన్ని "ఆదర్శ నియోజకవర్గం"గా మార్చేందుకు వడి వడిగా అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గాన్ని రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దుతానని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు సీఎంవో సమీక్షలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఆ నియోజకవర్గంలో గ్రీవెన్స్ లోని ఫిర్యాదులతో పాటు భూ వివాదాలు, భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం చర్యలపై అధికారులతో చర్చిస్తున్నారు.

అంతేకాకుండా కుప్పంను అభివృద్ధి పథంలో ముందుంచాలనే సీఎం ఆదేశాల మేరకు సీఎంవో కార్యాచరణ రూపొందించింది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రైతులకు లాభసాటి వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, సాగు, మంచినీటి ఎద్దడికి పరిష్కారం వంటి అనేకమైన సమస్యలపై అధికారులకు సీఎంవో దిశానిర్దేశం చేస్తోంది. ప్రతి ఇంటికి సోలార్ ద్వారా విద్యుత్ వెలుగులు పంచాలనే చేపట్టిన సూర్యఘర్ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారు. కుప్పం బస్టాండ్ ను ఆధునిక బస్టాండ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు.

## పవన్ కల్యాణ్‌కు వైరల్ జ్వరం

**అమరావతి, మహానాడు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వైరల్ జ్వరం సోకింది. జ్వరంతోపాటు స్పాండిలైటిస్ బాధపెడుతోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్నారు. ఈ పరిస్థితి వల్ల గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కల్యాణ్ హాజరు కాలేకపోవచ్చని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, మహానాడు:**


ముఖ్యమంత్రి వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్‌బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్‌బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వ పరంగా అమీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

## ఇక విశాఖ రైల్వే డివిజన్!

**న్యూఢిల్లీ:** ఉత్తరాంధ్ర వాసులకు కేంద్రం శుభవార్త ఇది. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

వాల్తేర్ డివిజన్‌ను విశాఖ డివిజన్‌గా పేరు మార్పు చేసింది. కూటమి ప్రభుత్వం విజ్ఞప్తిని పరిగణనలో తీసుకున్న కేంద్రం ఈ మేరకు చర్యలు ప్రారంభించింది. విశాఖ డివిజన్ పరిధి మార్చుతూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు వస్తాయి. విశాఖ డివిజన్‌లో 410 కి.మీ. పరిధి చేరుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

అలాగే, కొండపల్లి-మోటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్‌కు మార్చే చేసింది. ఇంకా, రాయగడ రైల్వే డివిజన్ పరిధి కూడా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025 ||

# వేల గొంతులు - లక్షల డప్పుల ప్రదర్శన వాయిదా!

- మందకృష్ణ మాదిగ



హైదరాబాద్, మహానాడు: ఈ నెల ఏడోతేదీన చేపట్టాల్సిన వేల గొంతులు – లక్షల డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ బుధవారం ప్రకటించారు. ఈ విషయాన్ని మాదిగ, ఉప కులాల ప్రజలు గమనించాలని, ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదించిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ, ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. నూతన తేదీని మళ్ళీ ప్రకటిస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మందకృష్ణ తెలిపారు.





# "ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా అనంతపురం

- అనంత ఉద్యాన సమ్మేళనంలో మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం, మహానాడు:

"ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా అనంతపురం జిల్లాను తయారు చేయడమే లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి కేశవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం ఏర్పాటుకు స్ఫూర్తి అని, దీనికి రైతులకు అంకితం చేస్తున్నామన్నారు.

రైతు బతుకులో మార్పు తీసుకురావాలని తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని అభినందిస్తున్నానన్నారు. ఒక చిన్న ప్రయత్నంతో అనంత ఉద్యాన సమ్మేళనం మొదలుపెట్టామని, దాదాపు 64 సంస్థలు హాజరయ్యాయన్నారు. జిల్లా రైతాంగానికి బాసటగా నిలబడడమే తమ ఉద్దేశమని, ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాలో 14 స్థానాలకు అన్ని స్థానాలకు గెలిపించిన రైతాంగానికి తాము అండగా ఉంటామన్నారు.

నిలబడతాయన్నారు. ఇంతకుముందు 1995 – 96లో మొదటిసారి డ్రిప్ ప్రవేశపెట్టినపుడు అనేక విమర్శలు వచ్చాయని, అయినా ముందుకు వెళ్ళామని, గత నాలుగేళ్లుగా డ్రిప్ పంపిణీ ఆగిపోయిందని, మళ్లీ తాము ప్రవేశపెడుతున్నామని మంత్రి కేశవ్ తెలిపారు.

ఉరవకొండలో సామూహిక ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 50,000 ఎకరాలకు నీళ్ళందించే కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు భారాన్ని తగ్గించి ఆదాయం పెంచి ముందుకు తీసుకోవడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆటోమేటిక్ వాల్వ్ సిస్టంలు, డ్రిప్, ఇతర పరికరాలు రైతులకు విస్తృతంగా అందిస్తామన్నారు. మెరుగైన టెక్నాలజీ ద్వారా రైతు శ్రమ తగ్గించి ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

గత పాలకులు 9.74 లక్షల కోట్లు అప్పు పెట్టిపోయారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఏడు నెలల్లో ఎన్నో ఇబ్బందులు పడినా కోలుకుంటున్నామన్నారు. షేర్ మార్కెట్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రానున్న కాలంలో ఉద్యాన పంటలలో ఐటీ ఉద్యోగులు కూడా పెట్టుబడులు పెడితే మరిన్ని లాభాలు వస్తాయని, ఆ దిశగా ఐటి ఉద్యోగులు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

వర్చువల్ గా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, అనంతపురం ఎంపీ అంబిక మాట్లాడుతూ జిల్లాలో పండే చీని, దానిమ్మ, ద్రాక్ష తదితర పంటలు జాతీయ మార్కెట్లో ఎంత ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల కాలంలో అరటి, బొప్పాయి లాంటి పంటలు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయని వాటికి సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధిక ధరలు లభిస్తాయన్నారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు 2014 – 19 మధ్యకాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ, కళ్యాణదుర్గంలో 30 వేల ఎకరాలలో ఐదు లక్షల టన్నుల టమోటాను రైతులు సాగు చేశారన్నారు. ధరల హెచ్చుతగ్గుల సమయంలో వారి పంటను కాపాడుకోవడానికి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, రైతులకు రాయితీపై డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఐదు ఎకరాల వరకు ఇస్తున్నారని, వాటిని ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి అందించాలన్నారు. జిల్లాలో గ్రోత్ ఇంజన్ గా గుర్తించిన పంటలతోపాటు సీతాఫలం, దానిమ్మలను కూడా చేర్చాలని ఆమె కోరారు. డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసేందుకు ఎకరాకు 630 రూపాయలు తీసుకుంటున్నారని, ఈ ధరను తగ్గించే ఏర్పాట్లు





నారు పోసే దగ్గర నుంచి పంట ఉత్పత్తులను నమ్ముకునే వరకు రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో మిరప, దానిమ్మ, సీతాఫలం లాంటి 24 పంటలు పండిస్తున్నారని, రైతు కష్టపడి పంట పండిస్తే సరైన మద్దతు ధర దక్కడం లేదని, వారిని ఆదుకుంటామన్నారు. అనంత జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేయడమే తమ లక్ష్యం అని, బ్రాండ్ అనేది చాలా ముఖ్యమని, బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేస్తామన్నారు. ఉద్యాన పంటల సాగులో బ్రాండ్ అనంతను సృష్టించాలన్నారు.

పంటల నాణ్యత మరింత పెరగాలని, మంచి విత్తనాలు ఎన్నుకోవాలని, ఎగుమతి చేయడం చేయాలన్నారు. అరటి ఎగుమతి జరగాలని, ఇప్పటికే ట్రైన్ ల ద్వారా అరటిని ఎగుమతి చేస్తున్నారని, జిల్లా బ్రాండ్ ను సృష్టించడం చేయాలన్నారు. ఢిల్లీకి వెళితే మన జిల్లా కర్బూజాకు మంచి గుర్తింపు ఉందని, అలా సహజంగానే కర్బుజాకి బ్రాండింగ్ వచ్చిందన్నారు. మన జిల్లా ఉత్పత్తులు ఎక్కువ రోజులు

లక్ష్మీనారాయణ, ఐఆర్టీఎస్, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆఫీసర్ అనితా బారక్, తదితరులు పాల్గొన్నారు.

టీజీ.భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సహాయకారిగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లా హార్టికల్చర్ పరిశ్రమని దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జిల్లాలో హార్టికల్చర్ ఎయిర్ పోర్ట్ ని ఏర్పాటు చేసి దేశంలోని వివిధ నగరాలకు వీలైనంత తొందరగా పండ్లను ఎగుమతి చేసే అవకాశం ఇచ్చి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నారన్నారు.

ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేయాలన్నారు.

తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రాంతంలో అరటి పంట టిష్యూ కల్చర్ ద్వారా సాగు చేస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో అరటి ధరలు తగ్గిపోతున్నాయని, ఆ ధరలు తగ్గిపోకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం, సహకార శాఖ బి.రాజశేఖర్ ఐ.ఏ.ఎస్, ఎపి. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, సెరికల్చర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో డాక్టర్ శేఖర్ బాబు, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విగ్నేష్ అప్పవు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు జిల్లా అభివృద్ధికి కృషి చేయండి

- కలెక్టర్‌ను కోరిన మంత్రి ఆనం

నెల్లూరు, మహానాడు:
రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని వారి నెల్లూరు నివాసంలో కలెక్టర్ ఒ.ఆనంద్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రికి కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా చేరువయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేయాలని కోరారు.

జిల్లాలో పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు,పెండింగ్ పనులు ,అమలవుతున్న పథకాలు, సోమశిల ప్రాజెక్టు సంబధిత పనులు, ఆత్మకూరు నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలు చర్చించారు. ప్రధానంగా విద్యా రంగంలో రానున్న నూతన విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నివాసం వద్ద సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి కలెక్టర్‌ని శాలువాతో సన్మానించారు.

# రేపు ఆలపాటి నామినేషన్

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఆనందబాబు పిలుపు

అమర్తలూరు: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సీల ఎన్నికల నేపథ్యంలో అమర్తలూరులోని ఆర్య వైశ్య కల్యాణ మండపంలో బుధవారం అమర్తలూరు మండల, కూటమి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు పాల్గొని, మాట్లాడారు. కూటమి పార్టీల



అభ్యర్థిగా పార్టీ అధిష్ఠానం ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అభ్యర్థిగా ప్రకటించిన సంగతి అందరికి విదితమేనని, ఈ నెల ఏడోతేదీన గుంటూరులో రాజా నామినేషన్ వేస్తారని తెలిపారు.


ఈ కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

అలాగే, ఆయన గెలుపునకు డోర్ టూ డోర్ క్యాంపైన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వేమూరు నియోజకవర్గం ఆబ్జెర్వర్ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తక్ అహ్మద్, అమర్తలూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సకాలంలో పూడిమడక ఫిషింగ్ హార్బర్ నిర్మాణం

- ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్

అనకాపల్లి, మహానాడు:
శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో రూల్ 377 అంశం కింద అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ సి.ఎం. రమేష్ పూడిమడక వద్ద ఫిషింగ్ హార్బర్ ను సకాలంలో పూర్తి చేయాలని లోక్ సభలో ప్రస్తావించిన అంశంపై స్పందిస్తూ కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, మంత్రి సర్బానంద సోనొవాల్ లేఖ రాశారు. సాగర మాల పథకం కింద సముద్రతీర ప్రాంత ప్రజల అభివృద్ధికి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ అన్నివిధాల సహయ సహకారాలు అందిస్తుందని, అక్కడి ప్రజల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉందని ఆ లేఖలో ప్రస్తావించారు. పూడిమడక ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టుకు సాగర్ మాల మార్గదర్శకాలకు అనుగుణంగా ఇప్పటికే నలభై కోట్ల రూపాయల



ఆర్థిక నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసిందని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తదుపరి అభ్యర్థనలు వచ్చిన తరువాత అవసరమైన చర్యలను తీసుకుని ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని సముద్ర తీర సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిరంతర మద్దతుకు, విలువైన సూచనలకు ఎంపీ శ్రీ రమేష్ ధన్యవాదాలు తెలిపారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపు

సత్తెనపల్లి, మహానాడు:
స్థానిక రఘురామ్ నగర్ ప్రజావేదిక వద్ద ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సత్తెనపల్లి, ముప్పాళ్ల మండల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు, మేధావులు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపు కోసం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించాలని కోరారు. సమావేశంలో పరిశీలకుడు అబ్దుల్ అజీజ్, తాతా జయప్రకాశ్ నారాయణ, వేములకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల డిపో పరిధిలోని కొత్త రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలి

- రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే వేగేశన

అమరావతి, మహానాడు:
బాపట్ల డిపో పరిధిలో కొత్త రూట్లలో బస్సుల ఏర్పాటుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే



వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు.

ఈ మేరకు ఆయన బుధవారం సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

2022లో కొత్తగా ఏర్పాటైన బాపట్ల జిల్లాకు బాపట్ల జిల్లా కేంద్రంగా మారిందని, అయితే ప్రజల నుంచి డిమాండ్ పెరిగినప్పటికీ జిల్లా హెడ్ క్వార్టర్స్ అంటే బాపట్ల నుంచి స్టేట్ హెడ్ క్వార్టర్స్, ఇతర ముఖ్య ప్రాంతాలకు బస్సుల ఫ్రీక్వెన్సీ, సర్వీసుల ఫ్రీక్వెన్సీని ఇంతవరకు పెంచలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు కల్పించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. రవాణా శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డిజిటల్ న్యూస్ పేపర్

గురువారం 06, ఫిబ్రవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

### డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,21,041

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మూర్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, ఫిబ్రవరి 2025 ||


# ‘తండేల్’ నా కెరీర్‌లో బిగ్గెస్ట్ మూవీ

## - అక్కినేని నాగచైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘తండేల్’. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా



హీరో అక్కినేని నాగచైతన్య విలేకరుల సమావేశంలో ‘తండేల్’ విశేషాలు పంచుకున్నారు.

**‘తండేల్’ సినిమాపై ఆడియన్స్‌లో చాలా అంచనాలు వున్నాయి. మీలో ఎలాంటి ఎక్సయిట్మెంట్ వుంది?**

నా కెరీర్ లో బిగ్గెస్ట్ ప్రొడక్షన్, హై బడ్జెట్ మూవీ. క్యారెక్టర్, స్టోరీ అన్ని రకాలుగా బిగ్ స్పాన్ వున్న సినిమా ఇది. చాలా ఎక్సయిట్మెంట్ వుంది.ఆల్రెడీ సినిమా చూశాం. చాలా కాన్ఫిడెంట్‌గా వున్నాం. సెకండ్ హాఫ్ అయితే యునానిమాస్ గా చాలా బాగా చెప్పారు. నాకు కూడా ఎమోషనల్ హై ఇచ్చింది. చివరి ముప్ఫై నిమిషాలు వెరీ సాటిస్ఫాక్షన్. క్లైమాక్స్ గ్రేట్ ఎమోషనల్ హై ఇస్తుంది.

**‘తండేల్’ కథ ఎలా వచ్చింది?**

దూత సమయంలో ఈ కథ విన్నాను. వాసు గీత ఆర్ట్స్‌లో ఈ కథని హోల్డ్ చేశారని తెలిసింది. డెవలప్ చేసి మంచి సేఫ్ వస్తే చెప్పమన్నాను. నేను మొదట విన్నప్పుడు ఒక డాక్యుమెంటరీ లా వుంది. సినిమాటిక్ లాంగ్వేజ్ లోకి తీసుకురావడానికి వర్క్ చేయాలి. అలా వర్క్ చేసిన తర్వాత అద్భుతంగా వచ్చింది.

**శ్రీకాకుళం వెళ్లి అక్కడి వారిని కలవడం ఎలా అనిపించింది?**

ఈ కథ మొదట ఓ ఐడియాగా చెప్పారు. పాత్రకు తగ్గట్టుగా మారాలంటే వాళ్ళ లైఫ్ స్టయిల్ తెలుసుకోవాలి. అలా తెలుసుకోవడానికి వాళ్ళని నేరుగా కలవాలని వెళ్లాం. మొత్తం హోం వర్క్ చేశాక నేను చేయగలనని కన్వెన్స్ అయిన తర్వాత జర్నీ మొదలైయింది.

**మీరు ఈ సినిమాకి ప్రాణం పెట్టి వర్క్ చేశారని బన్నీ వాసు చెప్పారు. యాక్టర్ గా నెక్స్‌ట్ లెవల్ కి వెళ్తారని అంటున్నారు?**

ప్రతిసినిమాతో ఇంకా బెటర్ అవ్వాలని ప్రతి యాక్టర్‌కి వుంటుంది. అయితే ఈ కథ రియల్ లైఫ్ క్యారెక్టర్ దొరికింది కాబట్టి ఇంకా మోటివేట్ అయ్యాను. యాక్టర్ గా నెక్స్ట్ స్టెప్ వెళ్ళే అవకాశం ఈ సినిమాలో కనిపించింది. దాదాపు ఎనిమిది నెలలు స్క్రిప్ట్, నా ట్రాన్స్ ఫర్మేషన్ మీదే వున్నాను. శ్రీకాకుళం యాస గురించి ట్యూషన్ తీసుకున్నాను. యాస రియల్లీ ఛాలెజింగ్ గా అనిపించింది.

**రాజు పాత్రని ఎంచుకోవడానికి కారణం?**

నాకు ఎప్పటి నుంచో రియల్ లైఫ్ స్టొరీస్ ఆధారంగా సినిమా చేయాలని వుండేది. పైగా ఇది మన తెలుగోళ్ళ కథ. ఇది నాకు స్ఫూర్తిని ఇచ్చింది. రూటెడ్‌గా వుండే కథలు చేయడానికి ఇష్టపడతాను.

**డైరెక్టర్ చందూ గురించి?**

చందుతో నాకు ఇది మూడో సినిమా. తనతో ట్రావెల్ అవ్వడం ఇష్టం. నన్ను కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తాడు. నా కోసమే ఆలోచిస్తుంటాడు. ఈ సినిమా కమర్షియల్‌గా తీసుకురావడానికి చాలా కష్టపడ్డాడు.

**ఇందులో ప్రేమకథకి ఎంత స్కోప్ వుంటుంది?**

‘తండేల్’ అవుట్ అండ్ అవుట్ లవ్ స్టోరీ. లవ్ స్టోరీ వెనుక మిగతా లేయర్స్ వుంటాయి.

**‘తండేల్’ మీనింగ్ ఏమిటి?**

శ్రీకాకుళం నుంచి గుజరాత్ వెళ్లి అక్కడ బోట్స్‌ని లీజ్‌కి తీసుకొని ఫిషింగ్ చేసుకొని అక్కడే అమ్మి తిరిగివస్తారు. ‘తండేల్’ అంటే లీడర్. ఇది గుజరాతీ వర్డ్. సినిమాని దాదాపు సముద్రంలో షూట్ చేశాం. రియల్ లొకేషన్‌లో షూట్ చేయడం పెర్ఫార్మెన్స్‌కి కూడా ప్లస్ అవుతుంది. జైల్ ఎపిసోడ్స్ చాలా ఎమోషనల్‌గా వుంటాయి.

# సూపర్‌స్టార్ మూవీకి అరుదైన రికార్డ్



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ సూపర్ హిట్ మూవీ ‘లూసీఫర్’ కి సీక్వెల్ రూపొందుతోంది. మొదటి పార్ట్‌కి దర్శకత్వం వహించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సీక్వెల్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ ముగించిన మేకర్స్ ప్రమోషన్స్ పనుల్లో బిజీ అయ్యారు. వచ్చే నెలలో విడుదల కాబోతున్న ఈ సినిమా గురించి మీడియా వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. సాధారణంగా మోహన్‌లాల్ సినిమా వస్తుందంటే మలయాళ సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. అంచనాలు భారీగా ఉంటాయి. ఆ అంచనాలను తగ్గకుండా ఈ సినిమా ఉంటుంది అంటూ దర్శకుడు పృథ్వీ రాజ్ సుకుమారన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందించినట్లు చెప్పుకొచ్చారు. తాజాగా సినిమా గురించి మరో ఆసక్తికర వార్త ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమాను 6 దేశాల్లో చిత్రీకరించినట్లుగా మేకర్స్ చెబుతున్నారు. అంతే కాకుండా ప్రపంచంలోని ప్రముఖ నగరాల్లో ఈ సినిమా షూటింగ్ జరిగిందని చెబుతున్నారు. 25 ప్రముఖ నగరాల్లో ఈ సినిమా షూటింగ్‌ను జరిపిన కారణంగా అరుదైన ఘనత దక్కిందని మలయాళ సినీ ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 6 దేశాల్లో, 25 నగరాల్లో సినిమా షూటింగ్ జరగడం అనేది మలయాళ సినిమా చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఈ సినిమా కథ రీత్యా అంత భారీ ఎత్తున షూట్ చేయాల్సి వచ్చిందని మేకర్స్ చెబుతున్నారు. లూసిఫర్ సినిమా మలయాళ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా ఇతర భాషల్లోనూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది.

మోహన్‌లాల్ పోషించిన పాత్రను తెలుగులో చిరంజీవి పోషించి గాడ్ ఫాదర్‌గా రీమేక్ చేయడం జరిగింది. లూసీఫర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటే గాడ్ ఫాదర్ మాత్రం ఆశించిన స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేదు. దాంతో లూసీఫర్ సీక్వెల్‌ను రీమేక్ చేసే ఆలోచన మెగాస్టార్ చిరంజీవి చేయక పోవచ్చు అని తెలుస్తోంది. మోహన్ లాల్‌కి ఎలాగూ తెలుగులో ఒక గుర్తింపు ఉంది. సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే కచ్చితంగా ప్రేక్షకులు సినిమాను చూసే అవకాశాలు ఉంటాయి.

అందుకే తెలుగులోనూ డబ్ చేసి విడుదల చేస్తారని తెలుస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందిన లూసీఫర్ సినిమాను మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.

# హిట్‌కి ఫార్ములా అదే

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఖుషి కపూర్ ఇప్పటికే సినీ రంగ ప్రవేశం చేసింది. ది ఆర్చీస్ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన ఖుషి కపూర్ ఆ సినిమాతో ఫ్లాప్‌ను అందుకుంది. ప్రస్తుతం ఖుషి నటించిన లవ్ యాపా సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఖుషి చాలా యాక్టివ్‌గా పాల్గొంటుంది. లవ్ యాపా ప్రమోషన్స్‌లో భాగంగా ఖుషి ఏ సినిమాకైనా పబ్లిసిటీ చాలా ముఖ్యమని, మనం దేన్నైనా ఆడియన్స్ వరకు తీసుకెళ్తేనే వారు ఆదరిస్తారని, అలా కాకుండా సినిమా తీశాం చూస్తారులే అనుకుంటే కుదరదని ఈ సందర్భంగా ఖుషి తెలిపింది. లవ్ యాపా సినిమా అందరి కంటే యూత్ ను ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని, కచ్చితంగా ఈ సినిమాను యూత్ మొత్తం ఆదరిస్తారని ఖుషి భావిస్తోంది. 16 ఏళ్ల లోపు వయసున్న ప్రతీ ఒక్కరికీ లవ్ యాపా నచ్చుతుందని ఖుషి ఈ సందర్భంగా తెలిపింది. అయినా మనం చేసిన సినిమా ప్రతీ ఒక్కరికీ నచ్చేలా తీయలేమని, తన మొదటి సినిమాది ఆర్చీస్ సినిమాకీ, ఇప్పటికీ తాను చాలా డెవలప్ అవడంతో పాటూ చాలా నేర్చుకున్నానని, స్టోరీ సెలెక్షన్ విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఖుషి వెల్లడించింది. లవ్ యాపా సినిమా ఓటీటీలో కాకుండా థియే టర్లలో రిలీజవుతుండటం వల్ల కాస్త టెన్షన్ పడుతున్నట్టు ఖుషి తెలిపింది. ట్రైలర్ రిలీజ్ టైమ్‌లో బిగ్ స్క్రీన్‌పై తనను తాను చూసుకున్నప్పుడు ఒణిక పోయానని, కానీ అలా చూసుకుని ఎంతో ఆనంద పడ్డానని ఖుషి ఈ సందర్భంగా వెల్లడించింది. సినిమా సక్సెస్ అనేది కలెక్షన్స్‌పై ఉంటుంది కాబట్టి ఆ కలెక్షన్స్ రావడానికి తన వంతు కృషి చేస్తానని ఖుషి ఈ సందర్భంగా చెప్పింది.



ఆమీర్‌ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ హీరోగా నటించిన లవ్ యాపా సినిమాకు అద్వైత్ చందన్ దర్శకత్వం వహించగా ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించాడు.



# సలార్ 2 ఎప్పుడంటే?

ప్రభాస్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన సలార్ మొదటి పార్ట్ కమర్షియల్ గా బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఐతే కె.జి.ఎఫ్ రేంజ్ లో సినిమా రాలేదన్న టాక్ అయితే ఉంది. ప్రభాస్ లాంటి కటౌట్ కి తగిన సినిమానే అయినా సలార్ 1 ని ఎందుకో కె.జి.ఎఫ్ పైన ఉంచలేకపోయారు. ఐతే ప్రశాంత్ నీల్ కూడా ఇదే విషయాన్ని చెబుతూ సలార్ 2 నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని వెల్లడించాడు. సలార్ 2 కచ్చితంగా ఊహించిన దాని కన్నా భారీగా ఉండబోతుంది. ఐతే ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాతో పాటు హనుతో ఆల్రెడీ ఫౌజీని మొదలు పెట్టాడు. ఇక లైన్ లో సందీప్ వంగ స్పిరిట్ కూడా ఉంది. ప్రభాస్ తో కల్కి 2 సినిమా ఈ ఇయర్ సెకండ్ హాఫ్ నుంచి చేయాలని నాగ్ అశ్విన్ ప్లాన్ చేస్తున్నాడు. ఎలాగు ప్రశాంత్ నీల్ నెక్స్ట్ ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు కాబట్టి ప్రభాస్ ఈలోగా ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేసే అవకాశం ఉంది. ఈ లెక్కన చూస్తే ప్రశాంత్ నీల్ ప్రభాస్ సినిమా 2026 కూడా కాదు 2027 లోనే సెట్స్ మీదకు వెళ్లేలా ఉంది. ప్రశాంత్ నీల్ కచ్చితంగా తారక్ సినిమా పూర్తి చేశాకనే అది ఉంటుంది.

సలార్ 2 విషయంలో తన కమిట్మెంట్ ఐడియాలజీ ఏంటన్నది సలార్ 1 వన్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ తెలిపాడు. సో సలార్ 1 కన్నా సలార్ 2 చాలా పెద్దగా ఉండబోతుంది. ఐతే అది ఎలా ఉంటుంది అన్నది మాత్రం ఇప్పుడప్పుడే చెప్పడం కష్టం. సెట్స్ మీద ఉన్న ప్రభాస్ సినిమాల రిలీజ్ అంచనాలు చూస్తే ఈ ఇయర్ రాజా సాబ్ ఒక్కటే వచ్చే ఛాన్స్ కనబడుతుంది. స్పిరిట్ కన్నా ఫౌజీ ఎక్కువ స్పీడ్ గా షూట్ జరుగుతుంది. సో నెక్స్ట్ ఇయర్ సమ్మర్ ఫౌజీ రిలీజ్ ఉండొచ్చు. ఆ నెక్స్ట్ స్పిరిట్ లేదా కల్కి 2 వస్తుంది. ఇక స్పిరిట్ ని కూడా షూటింగ్ పూర్తి చేసి ఆ తర్వాత ప్రశాంత్ నీల్ తో సలార్ 2 కి డేట్స్ ఇస్తాడు.



# W/O అనిర్వేష్ చిత్ర బృందాన్ని అభినందించిన - అల్లరి నరేష్

గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్, కిరీటి, సాయి ప్రసన్న ,సాయి కిరణ్, నజియా ఖాన్, అద్వైత చౌదరి తదితరులు నటించిన W/O అనిర్వేష్ చిత్రం యొక్క కొన్ని సన్నివేశాలను చూసి దర్శకుడు గంగ సప్తశిఖరను ప్రశంసించారు హీరో అల్లరి నరేష్. కొత్త తరహా స్క్రీన్ ప్లే తో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించింది సీనియర్ రైటర్ బాబీ కె ఎస్ ఆర్. ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు త్వరలో చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం చేకూర్చుతుందని అల్లరి నరేష్ అన్నారు.

సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసిందని, వి ఆర్ కె నాయుడు కెమెరామెన్‌గా తన ప్రతిభను చూపించారని కొని ఆడారు చిత్ర దర్శకుడు గంగ సప్తశిఖర. ఈ చిత్రాన్ని. ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.



# నాన్నకు నేనే హీరో

## -అఖిల్ మారిశెట్టి

హీరో కావాలన్న తన తనయుడు మారిశెట్టి అఖిల్ అభిరుచిని గమనించి, అతనిని హీరోగా పరిచయం చేసేందుకు పూనుకున్నారు అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయవేత్త, మారిశెట్టి శ్రీకాంత్. మారిశెట్టి అఖిల్ హీరోగా, భానుశ్రీ హీరోయిన్ గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె. టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై మారిశెట్టి శ్రీకాంత్. నిర్మించే నూతన చిత్రం చిత్రీకరణ మంగళవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయంలో ప్రారంభమైంది. టైటిల్ నిర్ణయించాల్సిన ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నిర్మాత నట్టి కుమార్ క్లాప్ నిచ్చిన అనంతరం మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ ఆంధ్ర ప్రదేశ్ కు తరలి రావాలని, షూటింగులు ఆంధ్ర ప్రదేశ్‌లో చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏదైతే ఆకాంక్షించారో అందుకు అనుగుణంగా చిన్న సినిమా నిర్మాతలు ఆంధ్రప్రదేశ్ కు తరలివచ్చి, షూటింగులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అలా వచ్చిన నిర్మాతలకు సింగిల్ విండో సిస్టంలో పర్మిషన్ లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా?. తెలియజేయాలని కోరుతున్నాను. టూరిజం లొకేషన్స్ ను మరింతగా అభివృద్ధి చేయాలి. పాడేరు, అరకు, విశాఖ వంటి తదితర లొకేషన్స్ లో షూటింగ్ లకు అనువైన లొకేషన్స్ ను గుర్తించి, వాటి అభివృద్ధితో పాటు నిర్మాతలకు అక్కడ షూటింగులు చేసుకునేందుకు సింగిల్ విండో సిస్టమ్ కింద త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి. చిన్న సినిమాల మనుగడకు తగిన చర్యలను తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడుని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ని, ఐటీ మంత్రి నారా లోకేష్ని, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ ని కోరుతున్నాను. అనకాపల్లి రాజకీయాలలో మంచి పేరున్న మారిశెట్టి శ్రీకాంత్ తన కుమారుడి ఆసక్తిని గమనించి, సినిమా నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం” అని అన్నారు.

హీరో మారిశెట్టి అఖిల్ మాట్లాడుతూ, “మొదట్నుంచి నాకు సినిమా రంగమంటే ఎనలేని మక్కువ. హీరో కావాలన్న నా అభిరుచికి మా నాన్న మద్దతు పలికారు. దాంతో నా నటనకు మెరుగులు దిద్దుకునేందుకు హైదరాబాద్‌లోని అన్నపూర్ణా ఫిలిం యాక్టింగ్ స్కూల్ లో నటనలో శిక్షణ పొందాను. తప్పకుండా ఈ తొలి చిత్రం నా కెరీర్ ను మలుపు తిప్పుతుందని భావిస్తున్నాను” అని అన్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144